# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 151 | హైదరాబాద్ | బుధవారం 03-12-2025 | పేజీలు : 12 | వెల : 1.00




## మొబైల్ ఫోన్లలో సంచార్ సాథీ యాప్.. నిఘా కోసమేనని ప్రతిపక్షాల ఆరోపణ

11లో


## నేటి భారతం

- నేను తిరస్కరిస్తున్నాను.. ఇది నా ఓటు గోప్యత, నా ప్రజాస్వామ్య హక్కు.
- మీరు ఎంచుకున్న వారంతా నాకు నచ్చకపోతే.. నా నిరసనను నమోదు చేసే ఆయుధం నోటా.
- అభ్యర్థులు మారనంత వరకు.. నోటా అనేది ఓటరు ఇస్తున్న ఒక బలమైన హెచ్చరిక.
- మౌనంగా ఉండడం నిస్సహాయత కాదు..
- నోటా బటన్ నొక్కడం క్రియాశీల తిరస్కరణ...
- నచ్చని అభ్యర్థిని ఎంచుకోవడం కంటే.. ఎవరూ వద్దు అని గట్టిగా చెప్పడమే నిజమైన ప్రజాస్వామ్యం.
- నోటా శక్తిని గుర్తించకపోతే.. ప్రతి రాజకీయ పార్టీ పాఠాలు నేర్చుకోవాల్సి వస్తుంది..
- నిజాయితీ, నిబద్ధత కలిగిన ఒక ఓటరు హెచ్చరిక ఇది..

– వి.జీ (సీనియర్ జర్నలిస్ట్)

## వరంగల్‌కు మహర్దశ..

కాకతీయ టెక్స్‌టైల్ పార్క్‌తో వేల ఉద్యోగాలు



11లో



11లో


## 'సేవా తీర్థ్'..

ప్రధానమంత్రి కార్యాలయం పేరు మారింది!

- ప్రధాని కార్యాలయ నూతన కాంప్లెక్స్‌కు 'సేవా తీర్థ్'గా నామకరణం
- దేశవ్యాప్తంగా రాజ్‌భవన్ల పేర్లను 'లోక్ భవన్'గా మారుస్తున్న కేంద్రం
- వలసవాద గుర్తులను తొలగించే ప్రక్రియలో భాగంగా ఈ మార్పులు
- ఇప్పటికే రాజ్‌పథ్‌ను కర్తవ్యపథ్‌గా, పీఎం నివాసాన్ని లోక్‌కల్యాణ్ మార్గ్‌గా మార్పు
- ప్రజలకు సేవ అందించడమే ప్రభుత్వ లక్ష్యమనే సందేశం

## కేంద్ర ప్రభుత్వం కీలక ఉత్తర్వులు..
# రాజ్ భవన్ పేరు మార్పు

- వలసవాద వాసనలను తుడిచిపెట్టే ఉద్దేశంలో భాగంగా పేర్లు మార్చాలని కేంద్రం నిర్ణయం
- లోక్ భవన్, లోక్ నివాస్‌లుగా మార్చే అంశాన్ని పరిశీలించాలని కేంద్ర హోంశాఖ లేఖ
- ఇప్పటికే పేర్లు మార్చిన బెంగాల్, తమిళనాడు, గుజరాత్, కేరళ, అసోం, త్రిపుర, ఒడిశా




11లో

## పాతబస్తీకి కొత్త అందం..

చారిత్రక బమ్రుక్‌నుద్దౌలా చెరువుకు పునరుజ్జీవం

- తుది మెరుగులు దిద్దుకుంటున్న బమ్రుక్‌నుద్దౌలా చెరువు
- మరో 15 రోజుల్లో ప్రారంభానికి సిద్ధం
- 18 ఎకరాలకు విస్తరించిన చారిత్రక చెరువు

11లో



## కాశీ ఎంపీగా అతని పట్ల గర్విస్తున్నాను: ప్రధాని మోదీ

11లో

## ఓటరు మహాశయా
# ఒక్కసారి ఆలోచించు..

మనం ఒక హోటల్ కి వెళ్తే ఏమి తినాలి అన్నది పదిసార్లు ఆలోచించి నిర్ణయం తీసుకుంటాం.. ఒక డ్రెస్ కొనాలంటే ఎన్నో షాపులు తిరిగి కొంటాం.. అలాగే పిల్లల చదువులకు ఎన్నో కాలేజీలు, స్కూళ్ళు చూసి సెలెక్ట్ చేస్తాం.. ఏ చిన్న విషయాన్నైనా ఒకటికి పదిసార్లు బేరీజు వేసుకుని ముందుకు వెళతాం.. అలాంటిది అయిదు సంవత్సరాలు మనలను పరిపాలించే ప్రభుత్వం విషయంలో, నాయకుల విషయంలో ఎంత జాగ్రత్తగా ఉండాలి.. మనం ఎవరికీ ఓటు వేయాలి..? మనం ఎన్నుకునే నాయకుడి చరిత్ర ఏమిటి..? ఎంత వరకు మనకు సహాయంగా ఉంటాడు..? ఆపదలనుంచి మనలను కాపాడగలడా..? లేడా..? అవినీతికి, అరాచకత్వానికి తావులేకుండా ఉండగలడా..? ఇవన్నీ ఆలోచించి ఎన్నుకోవాల్సి ఉంటుంది.. అయితే ఒక నాయకుడిని పోటీ నుంచి తప్పించడానికి మనకు సాధ్యం కాని వ్యవహారం.. కానీ అతను అవసరం లేదని నిర్ణయించడం ఇప్పుడు సులభతరం అయిపోయింది.. ఇవన్నీ ఆలోచించి ఎన్నికల సంఘం ఒక మహత్తరమైన అవకాశాన్ని మనకు కల్పించింది.. సుప్రీంకోర్టు 2013లో ఇచ్చిన తీర్పును అనుసరించి 'నోటా' అనే ఒక కాలాన్ని ఈవీఎంలలో ప్రవేశపెట్టబడింది.. అంతకు ముందు ఓటరు ఫారం 17 ఏలో బహిరంగంగా తమ అభిప్రాయాన్ని తెలపాల్సిన అగత్యం ఉండేది.. నోటాతో రహస్యంగా తమ అభిప్రాయాన్ని తెలిపే అవకాశం దొరికింది.. దీని ద్వారా మనం నోటా ద్వారా ఎన్నికల ప్రక్రియను వ్యతిరేకించవచ్చు..



12లో

- నోటా అనే ఆయుధం మీ చేతిలో ఉంది..
- ఎన్నికల సంఘం ఓటరుకిచ్చిన అద్భుత అవకాశం..
- మీకు నచ్చని నాయకుడిని వ్యతిరేకించవచ్చు..
- 2013లో సుప్రీం కోర్టు ఇచ్చిన చారిత్రక తీర్పు నోటా..
- ఫారం 17 ఏలో మీ అభిప్రాయాన్ని వెలిబుచ్చే అవసరం లేదు..

## త్వరలోనే ఆర్టీసీకి 1000 ఈవీ బస్సులు



11లో

- విద్యుత్ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ప్రభుత్వ భవనాలపై సౌర ఫలకాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి ఆమోదం

# నైపుణ్యాభివృద్ధి అంశాలపై అవగాహన ఉండాలి : జిల్లా కలెక్టర్

ములుగు జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 02 (భారత శక్తి): జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో కలెక్టర్ దివాకరటి ఎస్ అధ్యక్షతన మంగళవారం ఏ స్క్వేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కెరీర్ పై అవగాహన ఓరియంటేషన్ నిర్వహించారు. ములుగు జిల్లా పరిధిలోని 40 ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఒక్క రోజు ఓరియంటేషన్ ప్రోగ్రాం లో ముందుగా మై సెల్ఫ్ ఈవెంట్ ను ప్రారంభించి జిల్లా కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులకు కెరీర్ ఎంపికలో స్పష్టత, దిశానిర్దేశం ఎంతో ముఖ్యం అని, ఈ నేపథ్యంలో మొత్తం 30



ప్రత్యేక సెషన్లు ద్వారా విద్యార్థులకు కెరీర్ గైడెన్స్

తరగతులు నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రతి సెషన్ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడం, భవిష్యత్ లక్ష్య నిర్ధారణ, వ్యక్తిత్వ వికాసం, ఉన్నత విద్యావకాశాలు, పోటీ పరీక్షల అవగాహన, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై దృష్టి సారించనుందని అన్నారు. ఈ సెషన్లను ఉపాధ్యాయులు సమర్థవంతంగా సమన్వయం చేసి, ప్రతి విద్యార్థి ఈ కార్యక్రమం నుండి గరిష్ట ప్రయోజనం పొందేలా చూడాలని కలెక్టర్ గారు సూచించారు. విద్యార్థుల జీవితాల్లో మార్పు తీసుకురావడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా కీస్టోన్ పాఠశాలల ఫౌండర్ లక్ష్మి రెడ్డి మాట్లాడుతూ, ములుగు వంటి మారుమూల ప్రాంతాల్లో విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసే బాధ్యత క్రియాశీలకమని, ఈ కార్యక్రమం ద్వారా ఒక్క విద్యార్థి ప్రయోజకుడు అయినా విజయం సాధించినట్టేనని ఆమె పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా ప్రోత్సహించాలని తెలిపారు. అదేవిధంగా, విద్యార్థులకు అందుబాటులో ఉన్న ఉన్నత విద్యా అవకాశాలు, స్కాలర్‌షిప్‌లు, ప్రపంచ స్థాయి అవకాశాలపై అవగాహన కల్పించడం ఉపాధ్యాయుల ప్రధాన కర్తవ్యం అని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంచి ప్రతిభ కనపరచిన 5 గురు విద్యార్థులకు డిగ్రీ పూర్తి చేసే వరకు స్కాలర్షిప్ అందచేస్తామని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, ప్లానింగ్ కోఆర్డినేటర్ అర్షం రాజు, ఉల్లాస్ కోఆర్డినేటర్ కృష్ణబాబు, ఫౌండేషన్ ప్రతినిధులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు చర్యలు

**: జిల్లా ఎస్పీ**

ములుగు జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 02 (భారత శక్తి): ములుగు జిల్లా తాడ్వాయి మండలం లోని మేడారం సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర కోసం వచ్చే భక్తులు ముందుగా జాకారం సమీపంలోని గట్టమ్మ దేవాలయాన్ని సందర్శించుకుంటారని, ఆ సమయంలో భక్తులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు గాను, ట్రాఫిక్ నియంత్రణకు వీలుగా ఏర్పాట్లు చేయాలని ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ అన్నారు. నూతనంగా రహదారుల ఏర్పాట్లు, రోడ్డు విస్తరణ పనులను అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణ కోసం ముందస్తు చర్యలు తీసుకోవాలని, వివిధ శాఖల అధికారులతో కలిసి సమన్వయం చేసుకుంటూ



త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ములుగు డిఎస్పి రవీందర్,ఎఫ్ ఆర్ ఓ డోలి శంకర్, ములుగు సిఐ సురేష్, ఎస్ఐ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో పోరాటంకొనసాగిస్తాం

**: గీత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి గౌడ్**

మల్లంపల్లి/ములుగు జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 02 (భారత శక్తి): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో పోరాటాలు చేస్తామని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్ అన్నారు. ఇటీవల సూర్యాపేట లో జరిగిన కేజీ కేస్ రాష్ట్ర మహాసభలో నూతనంగా ఎంపికైన అనంతరం మహమ్మద్ గౌస్ పల్లి తాటి వనంలో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం గుండెబోయిన రవి గౌడ్ మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని అన్నారు. రెండు సంవత్సరాలు దాటిన ఇప్పటివరకు కల్లుగీత కార్మికుల సమస్యల పైన కనీసం సమీక్ష కూడా చేయక కపోవడం చాలా బాధకరమని అన్నారు.ఈ రెండు సంవత్సరాల కాలంలో 550 కి పైగా తాటి చెట్ల పైన నుండి పడిన బాధితులకు 13 కోట్ల రూపాయలు ఎక్స్గ్రేషియాలు మరియు తాడి కార్పొరేషన్ చెక్కులు ఇప్పటివరకు ఇవ్వక పోవడం చాలా బాధగా ఉన్నారు.50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి గీత వృత్తి పింఛను ఇవ్వాల్సి ఉండగా రెండు సంవత్సరాలు దాటినా కూడాపింఛన్ సైట్ ఓపెన్ చేయక అర్హులకు అన్యాయం జరుగుతుందని అన్నారు.జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెడతామని హామీ ఇచ్చినా కూడా. ఇప్పటికీ అమలు చేయలేదన్నారు ఏజెన్సీ ఏరియా



లపై గత ప్రభుత్వంలో మాట్లాడిన ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తక్షణమే సమీక్ష చేయాలనీ అలాగే 560 జీవో ప్రకారం అన్ని సొసైటీలకు 10 ఎకరాల భూమి తాటి చెట్ల పథకం కోసం కొని ఇవ్వాలని అన్నారు. ఇప్పటికైనా కల్లుగీత వృత్తి సమస్యలపై ముఖ్యమంత్రి గారు సమీక్ష జరిపి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని లేనిచో పోరాటాలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు బుర్రి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు రంగు సత్యనారాయణ గౌడ్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఉయ్యాల మధుకర్ గౌడ్ జిల్లా కమిటీ సభ్యులు తిర్రి సంపత్ గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు..

## ఏసీబీ పేరుతో మోసాలకు గురవవద్దని విజ్ఞప్తి

**ఆదిలాబాద్ ఎసిబి డిఎస్పి జి మధు**




ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 2 (భారత శక్తి) : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏసీబీ అధికారులు హెచ్చరించారు. తమను ఏసీబీ అధికారులమని చెప్పుకుంటూ, కొందరు అపరిచితులు ఫోన్ చేసి డబ్బులు అడుగుతున్నట్లు సమాచారం అందడంతో, ఈ మోసాలకు లోనుకావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఏసీబీ డీఎస్పీ జి.మధు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు, "ఏసీబీ అధికారులు ఎవరికి ఫోన్ చేసి డబ్బులు అడగరు. మీ ఫిర్యాదులకు ఏసీబీ అందించే సేవలు పూర్తిగా ఉచితం" అని స్పష్టం చేశారు. ACB పేరుతో ఎవరైనా డబ్బులు కోరినట్లయితే, వెంటనే ధైర్యంగా సంబంధిత పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు. "దయచేసి ఎవరికీ ACB పేరు మీద డబ్బులు ఇవ్వవద్దు మోసపోవద్దు" అని ఏసీబీ డీఎస్పీ జి.మధు హెచ్చరించారు.

## మాటగాం టోల్ ప్లాజా వద్ద క్షుణ్ణంగా వాహన తనిఖీలు రూరల్ ఎస్సై

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 2 (భారత శక్తి) : భైంసా స్థానిక ఎన్నికల నేపథ్యంలో రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఆధ్వర్యంలో భైంసా రూరల్ పోలీసులు మాటగాం టోల్ ప్లాజా వద్ద తీవ్రంగానే వాహన తనిఖీలు నిర్వహించారు. ఎన్నికల నియమావళి అమలులో భాగంగా ప్రతి వాహనాన్ని ఆపి పత్రాలను పరిశీలిస్తూ, అనుమానాస్పద వస్తువులను చెక్ చేశారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో ఎవరి వద్దైనా రూ.50 వేల కంటే ఎక్కువ నగదు లభిస్తే, అది సరైన ఆధారాలు ఉన్నప్పటికీ సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలు అవసరమైన వాహన పత్రాలు—డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ, ఇన్సూరెన్స్ మొదలైనవి వెంట తీసుకుని రావాల్సిందిగా




సూచించారు. అలాగే ద్విచక్రవాహనదారులు హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరిస్తూ రవాణా నియమాలు పాటించాలని కోరారు. పోలీసులు ఎన్నికల సమయంలో శాంతి భద్రతలను కాపాడేందుకు ఇటువంటి తనిఖీలు కొనసాగించనున్నట్లు తెలిపారు.




## గాంధీభవన్ లో టిపిసిసి విస్తృత స్థాయి సమావేశం

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) డిసెంబర్ 02: మంగళవారం రోజున గాంధీభవన్ లో టిపిసిసి విస్తృత స్థాయి సమావేశం జరిగింది. అనంతరం ఏఐసీసీ సెక్రెటరీ తెలంగాణ ఇంచార్జ్ మాజీ పార్లమెంట్ సభ్యులు విశ్వనాథన్ తో మాజీ డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి పాల్గొన్నారు.

## కొత్తలేబర్ కోడ్ ల వల్ల హక్కులు కోల్పోతున్న బహుజన కార్మిక వర్గం

**: బి ఎల్ టి యు రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్**

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) డిసెంబర్ 02: భారత రాజ్యాంగం ద్వారా బహుజన శ్రామిక వర్గానికి సంక్రమించిన చట్టబద్ధమైన హక్కులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ ల ద్వారా కాలం రాసిందని బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ బి ఎల్ టి యు రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బిఎల్ పి జిల్లా కార్యాలయంలో జరిగిన నిజామాబాద్, నిర్మల్ మంచిర్యాల జిల్లాల ముఖ్య నాయకుల సమావేశంలో దండి వెంకట్ పాల్గొని ప్రసంగించారు.




ఈ కార్యక్రమానికి బి ఎల్ టి యు నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్, బిఎల్ టీయూరాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. సిద్ది రాములు మాట్లాడుతూ, భారత రాజ్యాంగంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పొందుపర్చిన Act 1936, Act, 1948, Act,1963 Act 1976 లతో పాటు 29 కార్మిక రక్షణ చట్టాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చి ఆధిపత్య దోపిడి కార్పోరేట్ కంపెనీల రక్షణ కవచంగా, బహుజన కార్మిక వర్గ శ్రమ దోపిడికి లైసెన్స్ ఇచ్చిందని విమర్శించారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బహుజన కార్మిక వర్గం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. బీడీ కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా 4016/రూ.ల జీవన భృతి ఇవ్వాలని, మహా లక్ష్మి పేరుతో మహిళలకు 2500/ పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సబ్బని లత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. అరుణ, తెలంగాణ బహుళజన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. జగదిష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి చాట్ల పోశవ్వ, జిల్లా నాయకులు, పోశెట్టి, మున్సిపల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు జి. గంగా శంకర్, ప్రధాన కార్యదర్శి మక్కల ఎల్లయ్య, ఉపాధ్యక్షులు నవీన్, ఆర్మూర్ డివిజన్ నాయకులు రాజేశ్వర్, శ్రీనివాస్, బోధన్ డివిజన్ నాయకులు టి. సంజయ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చెతన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డీసీ వంశీకృష్ణకు వినతిపత్రం అందిస్తున్న రాక్ టౌన్ వెల్ఫేర్ సోసైటీ కార్యవర్గ సభ్యులు

ఎల్బీనగర్, డిసెంబర్ 02 (భారత శక్తి): హయత్నగర్ సర్కిల్ 3, డిప్యూటీ కమీషనర్ వంశీకృష్ణను సరూర్ నగర్ జిహెచ్ఎంసి కార్యాలయంలో రాక్ టౌన్ రెసిడెంట్స్ వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ వినోద్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ మణిపాల్ రెడ్డి కలిసి కాలనీలో ప్రతిరోజు రోడ్లు ఊడిచిన చెత్త కాలనీలో 3 నుండి 4 పాయింట్స్ లలో డంప్ చేసి అక్కడ నుండి డంపింగ్ యార్డ్ కి తరలించే విషయంలో ప్రతి రోజు ఒక్క ట్రిప్ టిప్పర్ మాత్రమే జిహెచ్ఎంసి నుండి రావడంతో కాలనీలో డంప్ చేసిన చెత్త క్లీన్ అవ్వడం లేదు.రోజు రోజుకు చెత్త పేరుకపోతుంది. కాబట్టి అదనంగా ఇంకోక వెహికిల్ ఏర్పాటు చేయమని కోరడం జరిగింది. అలాగే అవకాశం ఉంటే సొసైటీ వారు ప్రైవేట్ వెహికిల్ ఏర్పాటు చేసుకొని చెత్త తీసుకోని వెళ్తే డంపింగ్ యార్డ్ లో



డంప్ చేయడానికి కూడా పర్మిషన్ ఇప్పించమని కోరడం జరిగింది. దానికి డీసీ వంశీకృష్ణ సానుకూలంగా స్పందించి తప్పకుండా అదనంగా ఇంకొక వెహికిల్ వారానికి 1 లేదా 2 సార్లు ఏర్పాటు చేస్తాన్నారు. అలాగే ప్రైవేట్ వెహికిల్ పర్మిషన్ కోసం కూడా ట్రై చేస్తాన్నారు.

## సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

* **అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగసభలు నిర్వహించవద్దు**
* **సూర్యాపేట జిల్లా ఎస్పీ- నరసింహ**

సూర్యపేట, భారత శక్తి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 2 : జిల్లా ప్రతినిధి: శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా మంగళవారం నుండి ఈనెల 31 వరకు 30 పోలీస్ ఆక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండ కార్యక్రమాలు నిర్వహిస్తే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, అసత్యాలను వ్యాప్తి



చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం చర్యలు తప్పవు అని తెలిపారు. బాణాసంచా,డిజేలు ఉపయోగించవద్దు అన్నారు.

